త్రివర్ణ శోభితం

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా గురువారం ఘనంగా జరిగాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కంపెనీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రధాన కూడళ్లలో గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన చేపట్టారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీల విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

• ఘనంగా గణతంత్ర దినోత్సవం

ముత్తుకూరు : మండల పరిధిలోని అదానీ కృష్ణపట్నం పోర్టులో సీఈఓ జీజే రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మోహిత్ షెకావత్, గణేష్‌శర్మ, రామకృష్ణ, వెంకటేష్ భాస్కర్, దివ్యప్రణీత్, మనోహర్‌బాబు, పీఆర్వో హెడ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

• రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ మనోహరబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రత్యూష, పోలీసుస్టేషన్‌లో ఎస్సై శివకృష్ణారెడ్డి, మత్స్యకళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ రామలింగయ్య మువ్వన్నెల పతాకాలను ఆవిష్కరించారు. దొరువులపాళెం హైస్కూల్‌లో ఐఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, మారంరెడ్డి విక్రమ్‌రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఎంపీపాళెం హైస్కూల్‌లో సర్పంచ్ మునుకూరు జనార్దన్‌రెడ్డి, హెచ్ఎం వెంకటరమణయ్యలు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

వీఎస్‌యూలో..

వెంకటాచలం : మండల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకుటూరులోని విక్రమసింహపురి యూనివర్సిటీలో వీసీ జీఎం సుందరవల్లి జాతీయ జెండాను ఎగురవేసి జాతికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మండలంలోని వెంకటాచలం, సర్వేపల్లి, కసుమూరు, కనుపూరు, చెముడుగుంట, నిడిగుంటపాళెం, గుడ్లూరువారిపాళెం, పూడిపర్తి, గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమర యోధుల వేషధారణలతో విద్యార్థులు చేసిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే పోలీస్‌స్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్, అక్షర విద్యాలయం, ప్రభుత్వ వసతి గృహాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

కార్యాలయాల్లో..

పొదలకూరు : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. పోలీసులు కవాతు వందనం ప్రదర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్‌కుమారి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.సంగమేశ్వరరావు, ఎస్సై ఎస్‌కే కరిముల్లా, ఏపీఎస్‌డబ్ల్యూఓ కార్యాలయంలో డి.నరసింహారెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శివనాయక్, ఏఓ డీఎన్నార్ జెడ్పీ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్‌వైజర్లు, పొదలకూరు క్లస్టర్ హెల్త్ సెంటర్, మహ్మదాపురం పీహెచ్‌సీలో డాక్టర్ పద్మావతి, డాక్టర్ రమేష్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పొదలకూరు సచివాలయాల్లో సెక్రటరీ ఎస్‌కే అల్లాభక్షు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. పులికల్లు పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ మాధవి జెండాను ఎగురవేయగా సర్పంచ్ జీవీ సుబ్బమ్మ పాల్గొన్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.


ముత్తుకూరు : కృష్ణపట్నం పోర్టులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఈఓ జీజేరావు


ముత్తుకూరు : బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తహసీల్దార్ మనోహరబాబు

వాసు త్రివర్ణ జెండాలను ఆవిష్కరించారు.

మనుబోలులో..

మనుబోలు : మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, పీహెచ్‌సీ, వెలుగు కార్యాలయాలతో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుధీర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ముత్యాలరావు, జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం డేవిడ్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వజ్రమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, కొమ్మలపూడి సర్పంచ్ బండెల వేణుగోపాల్, ఈఓపీఆర్డీ పుట్టా రమణయ్య ఏఓ రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు దువ్వూరు రాజేశ్వరమ్మ, తుపాకుల కల్పన, వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి మధురెడ్డి, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీపీగూడూరులో..

తోటపల్లిగూడూరు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర వేడుకల విశిష్టతను వివరించారు. అలాగే పలు పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో పలువురు సిబ్బందికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ హేమలత, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యుడు రాయపు శీనయ్య, వైఎస్సార్‌సీపీ మహిళా నేత ఎంబేటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైరపర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, అలాగే అన్ని గ్రామాల పరిధిలో సచివాలయాలు, పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించి, మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిభ చూపిన సచివాలయ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

విడవలూరులో..

విడవలూరు ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయంలో ఎంపీపీ భవానమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌తో పాటు అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగరవేసి, గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. మండలంలోని 13 సచివాలయాల్లో గణతంత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నేతలు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో..

ఇందుకూరుపేట : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కల్పన ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో-కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.


వెంకటాచలం ఐసీడీఎస్ కార్యాలయంలో..

వారి త్యాగాలను స్మరించుకుందాం – ఎంవీఐ

కొడవలూరు : స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాల మురళీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని చింతచెలిక ఓవెల్–18 పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.హరిబాబురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.

• స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వి.నాగరాజు, సూపరింటెండెంట్ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జి.సుబ్బారావు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఏఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. కొడవలూరు హైస్కూల్‌లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం ఇందిరా దేవి, సంస్థ ఎండీ రాజారెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారావు, భాస్కర్‌రావు పాల్గొన్నారు. కొడవలూరులోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పి.దేవసహాయం జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్కే.మహమదీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నార్తురాజుపాళెంలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.కుమార్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు, డైరెక్టర్ పి.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

కోవూరులో..

కోవూరు : మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మజ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ లీలా ప్రకాష్, పీఆర్ కార్యాలయంలో డీఈ గౌతమ్‌కుమార్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీ సుజాత, సెబ్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు, సంఘమిత్ర కార్యాలయంలో ఏపీఎం వెంకటస్వామి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ శ్రీనివాసులు, సర్కిల్ కార్యాలయంలో సీఐ రామకృష్ణారెడ్డి మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సీనియర్ సహాయకుడు శ్రీనాథ్, ఆర్ఐ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు. ఇనమడుగు సెంటర్‌లో ఉన్న ఎయిడెడ్ పాఠశాల ఆవరణలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పారిశ్రామికవేత్త మేకల వెంకటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

కోర్టు ఆవరణలో..

కోవూరు సెషన్స్ కోర్టు ఆవరణలో రిపబ్లిక్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి సి.మురళీధర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వైజే పద్మశ్రీ, అడిషనల్ జ్యుడీయల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జె.కాత్యాయనీ, న్యాయవాదులు భాస్కర్‌రావు, శేషమ్మ, వెంకురెడ్డి, ప్రసాద్, మధుసూదన్‌రావు, శ్యామాచార్యులు, చెన్నయ్య, రమణయ్య, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.


పొదలకూరు : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్


బుచ్చిరెడ్డిపాళెం : వరిణిలో..


పొదలకూరు : జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


తోటపల్లిగూడూరు : మండల పరిషత్ కార్యాలయంలో..


మనుబోలు : మండల పరిషత్ కార్యాలయంలో..


ఇందుకూరుపేట : తహసీల్దార్ కార్యాలయంలో..


మనుబోలు : కొమ్మలపూడిలో..


కోవూరు : మాట్లాడుతున్న న్యాయమూర్తి సి.మురళీధర్


విడవలూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద..


వెంకటాచలం : వీఎస్‌యూలో మాట్లాడుతున్న వీసీ సుందరవల్లి


కోవూరు : విద్యార్థులకు బహుమతుల అందజేత


కొడవలూరు : మండల పరిషత్ కార్యాలయంలో..


బుచ్చిరెడ్డిపాళెం : కమిషనర్ కార్యాలయంలో..


కొడవలూరు : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంవీఐ బాలమురళీకృష్ణ

క్లుప్తంగా

సాయినాథునికి విశేష పూజలు


ప్రత్యేకాలంకరణలో బాబా

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శాశ్వత ఉభయకర్తల గోత్రనామాలతో పూజలు, సాయంత్రం మందిరంలో భక్తుల భజనలు, రాత్రి పల్లకిసేవ గావించారు. శేజ్‌హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ



బుచ్చిరెడ్డిపాళెం(విడవలూరు) : మండలంలోని దండిగుంట గిరిజన కాలనీలో నూతన రామాలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కృషితో టీటీడీ వారి సహకారంతో గిరిజన కాలనీలో రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ ఆలయాన్ని సమరత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు భక్తవత్సలయ్య, నేతలు శ్రీధర్, మస్తానయ్య, మల్లి పాల్గొన్నారు.

విశిష్ట సేవకు పురస్కారం


కలెక్టర్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న బుచ్చి కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురు అధికారులు, ఉపాధ్యాయులు గురువారం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. నెల్లూరు నగరంలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారు ఈ పురస్కారాలు పొందారు.


ముత్తుకూరు : వైస్ ప్రిన్సిపల్ పద్మారాణి


ఇందుకూరుపేట : ఏడీ మురళీకృష్ణ


కోవూరు : డీఎల్‌డీఏ డైరెక్టర్ సోమయ్య


వెంకటాచలం ఇన్‌స్పెక్టర్ గంగాధరరావు


బుచ్చిరెడ్డిపాళెం : స్టాఫ్ నర్సు శేషమ్మ


కోవూరు : సీఐ కె.రామకృష్ణారెడ్డి

ముత్తుకూరు : మండల కేంద్రంలోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్, జువాలజీ లెక్చరర్ సోమా పద్మారాణికి గురువారం గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ చక్రధర్‌బాబు విశిష్ట సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సుజాత, జిల్లా కో–ఆర్డినేటర్ హేమలతలకు పద్మారాణి కృతజ్ఞతలు చెప్పారు.

పశుసంవర్ధక శాఖ ఏడీకి

ఇందుకూరుపేట : పశుసంవర్ధక శాఖ ఏడీ మురళీకృష్ణ, మండల ఏఓ రఘునాథ్‌రెడ్డి, ఏహెచ్‌ఏ తోపుకుంట జగదీష్‌కు కలెక్టర్ చక్రధర్‌బాబు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

11 మందికి..

కోవూరు : మండలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 11 మంది కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. తహసీల్దార్ పద్మజ, డీఎల్‌డీఏ ఈడీ సోమయ్య, కోవూరు సీఐ కె.రామకృష్ణారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ మనోజ్‌కుమార్, సివిల్ సప్లైస్ డీటీ కృష్ణప్రసాద్, ఆర్ఐ రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఇనమడుగు పీహెచ్‌సీ డాక్టర్ రవిబాబు, లేగుంటపాడు పశువైద్యాధికారి ప్రీతి సాల్మన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, సబ్ ట్రెజరీ సిబ్బంది రమాదేవి అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

ఉత్తమ స్టాఫ్ నర్సుగా శేషమ్మ

బుచ్చిరెడ్డిపాళెం(విడవలూరు) : మండలంలోని రామతీర్థం పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సు శేషమ్మ జిల్లాస్థాయి ఉత్తమ నర్సుగా ఎంపికైంది. ఈ మేరకు కలెక్టర్ చక్రధర్‌బాబు చేతుల మీదగా ప్రశంసాపత్రాన్ని అందుకుంది.

బుచ్చి కమిషనర్‌కు..

బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తమ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు కలెక్టర్ చక్రధర్‌బాబు చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

వేడుకగా వసంత పంచమి


చిన్నారులకు అక్షరాభ్యాసం

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లో ఉన్న లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం రాత్రి వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు ఎం.శ్యామ్‌ప్రసాద్, కొమ్మి వేణుగోపాల్, దాసరి శ్రీనివాసులు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట


ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న అర్చకులు

పొదలకూరు : పట్టణంలోని అయ్యప్పనగర్‌లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగింది. ఉదయం 8 నుంచి స్వస్తివచనం, అగ్నిప్రణయం, కలశారాధన, హోమాలు, ఇతర పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. 10 గంటలకు యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, పరివార దేవతా మూర్తుల ప్రతిష్ఠోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ బి.మాల కొండారెడ్డి, కమిటీ సభ్యులు అల్లూరు రమణయ్య, జి.మోహన్‌రావు, కె.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

సెబ్ అధికారుల విస్తృత తనిఖీలు


కొడవలూరు : నార్తురాజుపాళెంలో మద్యం దుకాణం వద్ద సెబ్ అధికారులు

కొడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం(విడవలూరు) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా డ్రైడే అమలులో ఉండడంతో కోవూరు ఎస్ఈబీ అధికారులు గురువారం కొడవలూరు, విడవలూరు, వావిళ్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈబీ సీఐ ఆర్.నరహరి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున మద్యం విక్రయాలు జరగకుండా అన్ని గ్రామాల్లో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సీఐ వెంట ఎస్ఈబీ ఎస్సై డి.శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు మస్తానయ్య, కె.శ్రీనివాస్, పాల్ ఉన్నారు.